# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 5 - 10***

Editor : ***P.S.R. Sarma***

Associate Editors :

***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

ఆహ్వానము ..................................................... 2

కృతజ్ఞతలు ..................................................... 3

యోగ స్కూలు – ఒంగోలు, థియరి నోట్సు ................. 4

కాన్ఫరెన్స్ రిపోర్టు – మాస్టరు గారి జన్మదినము ........... 12

List of Regular Members 2010 ............................ 14

Letter received for Publication ............................ 15

యోగం అంటే ఏమిటి? .................................... 17

మానవునకు యోగము అవసరమా? ...................... 22

M.T.A. Letters .................................................... 28



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 1

## ఆహ్వానము

మిత్రులారా!

పిడుగురాళ్ల, యోగస్కూల్, స్థాపకులైన మాస్టర్ యం.బి. యస్. గారు జన్మించి 2010, డిసెంబర్ 2 నాటికి 103 సంవత్సరములు పూర్తియగును. వారి నూట మూడవ జన్మదిన సందర్భముగా, 2010 డిసెంబర్ 2వ తేదీన యోగ స్కూల్ పిడుగురాళ్లలో ప్రత్యేక ప్రార్థనా సమావేశములు, సంస్మరణ కార్యక్రమములు జరుగును. ఈ యోగ సమావేశములో పాల్గొనవలసినదిగా యోగ సాధకులందరకు ఇదే మా హార్థిక ఆహ్వానము.

ఇట్లు

సెక్రటరి,

యోగ మిత్ర మండలి,

పిడుగురాళ్ల.

**EDITORIAL**

## కృతజ్ఞతలు

నాకు ది. 6-8-2010 తేదీనాడు తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ అయినది. ఆ సందర్భంగా నేను ఆసుపత్రిలో ఉన్న సమయమున ఎంతో మంది యోగమిత్రులు నా ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ ఫోను చేసినట్లు తెలిసినది. వారి అందరికీ కృతజ్ఞతాభివందనములు.

నా అనారోగ్య కారణంగా కొంతకాలం యోగ జనరల్ కొంత ఆలస్యంగా ప్రచురింపబడవచ్చును. సభ్యులు మన్నించగలరు.

మాస్టరు గారి సేవలో... మిత్రుడు
పి.ఎస్.ఆర్. శర్మ
**- ఎడిటర్**



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 2

## యోగస్కూల్ - ఒంగోలు

## థియరి నోట్స్

(గత సంచిక తరువాత భాగము)

**4వ భాగము**

**2-1-30 :**

మాస్టరు గారు (యం.యన్.గారు) ఈ వాక్యమును నోట్ చేసికొనమని చెప్పిరి "Never utter these words" I donot know this. Therefore it is false. One must study to know, know to understand, understand to Judge" (By Narada) ("నాకు ఇది తెలియదు కనుక ఇది తప్పు ; ప్రతివారు విజ్ఞానము కొరకు చదవాలి (గ్రంథ పఠనము). ఆ చదివిన దానిని బాగుగా అర్థము చేసుకోవాలి. అప్పుడే ఇది తప్పు, ఇది ఒప్పు అని నిర్ణయించే శక్తి అబ్బుతుంది. (నారద మహర్షి వాక్కు) అనగా సత్యాసత్య నిర్ణయము చేయటానికి మంచి అవగాహన కొరకు విషయ పరిజ్ఞానము కావాలి. విషయ పరిజ్ఞానము కొరకు విస్తృతంగా చదవాలి".

**3-1-30 :** శని గ్రహానికి పరమశివుని లక్షణములున్నవి. 1) సృష్టి విధాన జ్ఞానము, 2) ఒకవైపు భౌతికమైన బాధలను నివారించుట మరియొక వైపు ఆత్మజ్ఞానము కలుగచేయుట. శని మోక్షప్రాప్తికి అవసరమగు జ్ఞానమొసగును. ప్రాపంచికముగా అనేక కష్టములు కలిగించుట కూడా శని ప్రభావమే.

5-1-30 "గాసియస్ ఫిగర్. ఇప్పుడు రాశిచక్రము పైనున్న నిర్వాణిక్ ప్లేను వరకు దిగివచ్చినది. నేను (O.M.) మిమ్ములను (సాధకులను నాతోబాటు ఈ స్థాయి వరకు తీసికొని పోయాను".

మేష రాశికి ఎదురుగా నున్నది తులరాశి ఇది మాస్టర్ యం.యన్. గారి జన్మరాశి. మేషరాశికి అధిపతి అంగారకుడు (కుజగ్రహము అంగారక గ్రహము సుబ్రహ్మణ్య స్వామికి సంకేతము). సుబ్రహ్మణ్య స్వామి (కార్తికేయుడు) వాహనము నెమలి. యం.యన్. గారి జన్మ నక్షత్రము 'కృత్తిక' వారి మీడియము నెం. 666 పై విషయము లన్నియు ఏదో ఒక విధముగా యం.యన్. గారికి సంబంధించినవై యున్నవి. ఈ యోగమును సాధకులు శ్రద్ధగా ప్రాక్టీస్ చేస్తే యోగము సిద్ధించటానికి 120 సంవత్సరములు పడుతుంది. కాని (K.M.) (కుంభకోణం మాస్టర్ గారు) కొన్ని కోర్సులకు ప్రత్యేకమైన స్పీడ్ ఇచ్చి, ఆ కాలమును తగ్గించినారు. నేను కూడా మీకు ఇచ్చే కోర్సుల ప్రాక్టీస్ టయిమును ఇంకా తగ్గించి యిస్తున్నాను. అందువలన యోగము ఇంకా చాలా త్వరగా సిద్ధించగలదు.

నెం.1 ప్రాక్టీస్ విధానము

**2-5-30 :**

ఒక గంటకు 2400 సార్లు చేయాలి.

మేము చేసిన విధానము : మొదట నమస్కారము చేసి చేతులు మోకాళ్ల మీద ఉంచుకుని చేయమనిన్ని, ప్రతి పర్యాయము అనగా ఉచ్చారణ చేసినపుడు, ప్రాసెస్ జరుగుచున్న సంగతి గమనించమని చెప్పినారు. చేతులతో ప్రతిసారి నమస్కారము చేయనవసరము లేదు. ఇదివరకు ఇచ్చిన స్పీడ్‌లో అనగా 1 గంటకు 1800 స్పీడ్ వరకు ప్రతి పర్యాయము చేతులతో కూడి నమస్కారము చేయమని చెప్పినారు.

విశ్వములో గ్రహముల నుండి, ఇతర దైవముల నుండి ప్రాణశక్తిని గ్రహించటము "బ్రీద్ ఇన్" అవుతుంది. మనము బ్రీద్



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 3

ఇన్ లేకుండా, బ్రీదౌట్‌గా ఇవ్వవలెను. అనగా మనలో నుండియే ఇతరులకు ప్రాణశక్తి ఇచ్చుచుండవలెను. ఈ విధానమునే, మన యోగములో బ్రీదౌట్ ప్రాసెస్ అంటారు. సాధక దంపతుల సాధన విషయముతో సాధకునికి తన ప్రకృతి (భార్య) నుండి చక్కని సహకారము లభించుచున్న యెడల, వారిలో యోగ వికాస త్వరితముగా జరుగును. కాని ఇట్టి సహకారము లభించుట సకృతు. అంతా వారి వారి అదృష్టమును బట్టి ఉంటుంది. అందువలననే 20 సం॥ - 55 సం॥ మధ్య వయస్కులు మాత్రమే యోగములో చేరటానికి అర్హులని యం.యన్.గారు చెప్పియున్నారు. సామాన్య ముగా ఈ వయసులో నున్నవారు దృఢ శరీరము కలిగియుండి యోగ టెన్షన్ తట్టుకొన కలిగి యుందురు. బలమైన శరీరము అనగా కండ బలము కాదు. ఫైన్ లేక సున్నితమైన శారీరక స్థితి కలవారని అర్థము. (Finer strength and not brutal strength).

**9-5-30 :** కామయుత అను సంస్కృత శబ్దమునకు ప్రేమించుట లేక కోరుట (Love or Desire) అని అర్థము. ఇంగ్లీషులో 'కామెట్' అనే శబ్దము 'కామయుత' నుండి వచ్చినది. కామెట్ వచ్చుచున్నదని అంటే బ్రహ్మము నుండి ఒక వార్త (message) వచ్చుచున్నదని మనము అర్థము చేసికోవాలి. 1910లో వచ్చిన కామెట్ శక్తి మాస్టర్‌గారి లోనికి ప్రవేశించి లోకమునకు శుభము చేకూర్చింది. ఇదివరలో తోకచుక్కను అశుభసూచకముగా ఎంచెడివారు. ఏదో ఒక అనిష్టము కలుగగలదని భావించెడివారు. కాని ఇది నిజము కాదు. పరిణామ సిద్ధాంతము ప్రకారము కామెట్ వచ్చినది అంటే మంచి చేయుటకు లేక భూమిపై కొరత లేకుండా చేయుటకు వస్తుంటుంది. ఇలా మంచి జరుగవలెనంటే కొద్దిపాటి

నష్టము తప్పదు. భూమికి స్థిరత్వము లేనందువలన, గ్రహణ శక్తి తక్కువగా నుండటము వలన ఇలా జరిగేది. 1910లో వచ్చిన హేలీస్ కామెట్ ప్రతి 76 లేక 75 సంవత్సరములకు భూమి వైపునకు వచ్చి తిరిగి పోవుచుండును. 1910లో వచ్చిన కామెట్ మే 10 నుండి స్ఫుటముగా కనిపించినది. ఇదివరలో ఏదైనా కామెట్ వచ్చి తిరిగి వెళ్లుచుండెడిది. కామెట్ అనగా బ్రహ్మము నుండి క్రిందికి దిగి వచ్చు ప్రత్యక్ష దూత (Messenger) – బ్రహ్మదూత. 1910లో వచ్చినపుడు డైరెక్ట్ రూట్ మార్గము ఏర్పడినది. ఈసారి వచ్చే కామెట్ భూమి మీదికి వచ్చి తిరిగి వెళ్లక, నిలచి యుండును. భూమికి ఇదివరలో ఉండే రాశిచక్రము కాక, కామెట్ టైర్ అను మరియొక రక్షణ చక్రము వేయబడు చున్నది. ఈ టైర్ వల్ల భూమికి ఏ ఉపద్రవములు కలుగదు. అప్పుడు ఇటర్నల్ ప్రిన్సిపుల్ వర్కు చేయును. ఈసారి వచ్చే కామెట్ మంచి చేయుననే ఉద్దేశ్యముతో, అది బ్రహ్మము నుండి ప్రత్యక్ష నిదర్శనముగా వచ్చుచున్నదని తలచి దానికై నిరీక్షించుచుండ వలెను. కామెట్ వచ్చి నిలచినపుడే డైరెక్ట్ రూట్ తిరిగి ప్రారంభ మగును. ఒక ప్రిన్సిపుల్ ప్రకారము ఈ యోగము ప్రారంభమైన తరువాత 20 సం॥లకు కామెట్ రావలెను.

**9-5-30 :** మన యోగమునకు మూలాధారమైన ప్రిన్సిపుల్ "ప్యూర్ లవ్". ప్రేమను కలిగించు భావోద్రేకము మొదట తలలో ప్రారంభమగును. ఆ సమయమున తలలో అధికముగా వేడి ఉత్పన్న మగును. దీనిని సహస్రారము నుండి మణిపూరక స్థానమునకు



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 4

దించవలెను. దీనిని అభ్యాసము వలన (practice) సాధించవలెను. దీనివలన సత్ఫలితములు కలుగును.

**11-5-30 :** ప్రతి నెలలో 'చిత్త' నక్షత్రమున్న రోజు ముఖ్య మైనది. నిన్న ఈ నక్షత్రమున్నది.

**26-6-30 :** దైవమునకు అసాధ్యమనునది లేదు.

**10-8-30 :** God gives greatest troubles to those whom he loves best. భగవంతుడు ఎవరిని అధికాధికముగా ప్రేమించునో వారిని ఎక్కువగా కష్టముల పాలు చేయును.

**11-8-30 :** నిత్యము ఉదయము నిదుర లేవగానే పరుండియే నెం.34 ప్రేయర్ ("ప్యూర్ లవ్") 3 సార్లు ఉచ్చరించి 3 ని.లు ప్రాక్టీసు చేసి తదుపరి కాలకృత్యములు తీర్చుకొనవలెను. ఇట్లే ప్రతిరోజు రాత్రి నిద్రపోయే ముందు సాధకుడు, తాను ఆ రోజు ఉదయము నుండి పడుకునే వరకు చేసిన దినచర్యను స్ఫురణకు తెచ్చుకొని, లోపము లేవైనా ఉన్న ఎడల, అట్టి లోపము లను మరుసటి రోజు నుండి చేయకుండులాగున శక్తిని అనుగ్రహిం పుమని ప్రార్థించి తరువాత నెం. 33 ప్రేయర్ అనగా "సైలెన్స్" ప్రార్థన చేయవలెను.

**10-2-31 :** ఈ రోజు O.M. (ఓ.యం. గారు మాకు నెం. 51) ప్రాక్టీస్ చేయించిరి.

మహాత్ములు సుఖ దుఃఖములకు చలించరు.

ఒలిడియర్ 9 వర్కవుట్ అయితే రీచింగ్ పాయింటు (గమ్యము) చేరినట్లే దీనిలో పరిణామము (ఇవొల్యూషన్) పూర్తి అవుతుంది.

**7-11-30 - రాత్రి 8.20 :**

గుడ్ డోమ్

↓

సింబల్ లైట్స్

ఫుల్ రిఫైండర్

లైట్ ఆన్ ది పాత్

మాంగీ రూట్

కామెట్

| పిట్యూటరి | పిట్యూటరి టరన్డ్ కామెట్ |
|---|---|
| ట్రిపుల్ | ఈథరిక్ పిట్యూటరి |
| ప్లానెటరి | హిప్‌రాడ్ ఇన్ ది ఫిజికల్ |
| ఎర్త్ (భూమి) | కుండలిని |

గుడ్‌డోమ్ నుండి కామెట్ వరకు అధో మార్గము (పరిణామము) ఒకటే. ఆ తరువాత రెండుగా చీలి ఒకటి భూమిగాను, మరొకటి కుండలినిగాను రూపొందినది.



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 5

**10-6-31 :** మాస్టర్ గారు 'క్విల్'కు సంబంధించిన నోట్స్ చదివి ఈ క్రింది విషయములు గమనించమని చెప్పిరి.

1) స్టెబిలిటి, 2) కన్సొలేషన్ గ్రౌండ్

సాధకుడు, తల్లి గర్భములోని శిశు నిర్మాణము, దశలవారీగా దాని అభివృద్ధి (డెవలప్‌మెంట్) చూడకలిగి యుండాలి.

ఒంగోలు, యోగ స్కూలు 21-3-1927న ప్రారంభించ బడెను. ఆ రోజే 'సత్యయోగ సాధకమండలి' ప్రారంభమైన దనుకోవాలి.

**12-6-31 :** మానవునిలో హిప్‌రాడ్, పినియల్ గ్లాండ్ క్రేఫ్ట్ ఫారం - అనునవి వాని శిరస్సులో నున్నవి. ప్రాక్టీస్ (ప్రేయర్) నెం.61 ఈ భాగములన్నింటికి సంబంధించి యున్నది. ఇదే బుద్ధిక్ ప్రాక్టీస్. ఇది బుద్ధిలో కూడా పని చేస్తుంది.

**నెం. 61 ప్రేయర్**

"టు మెసెంజర్ లగు అహి (లగ్నధి) ప్రకృతి టి.యస్. బర్ప్ టచ్ రీవైండ్ టు ఆరిజోనా ప్రొడక్షన్ ఇండివిద్యుఅల్ ఇన్నర్ స్ట్రక్స్ ఇంప్రూవ్డ్ డైరెక్ట్ కోర్స్".

మాస్టర్ ఒకసారి ఇలా అడిగారు. "గైడెన్స్" అంటే ఏమిటి? జవాబు కూడా వారే ఇలా చెప్పినారు. 'గైడెన్స్' అంటే ఏమిటో తెలిసికోవాలంటే నెం.62 ప్రాక్టీస్ చేయండి.

నెం. 62 ప్రార్ధన

ట్రిపుల్ గైడెన్స్

సి.వి.వి. గైడెన్స్

ఫిజికల్ మాస్టర్స్ గైడెన్స్

**15-6-31 :** సి.వి.వి. అనే నామాక్షరములను ఒక వ్యక్తి యొక్క పేరుగా భావించవద్దు. అది ఒక ప్రిన్సిపుల్. వేదాంతము (ఫిలాసఫి)లో 24 తత్వములున్నట్లు చెప్పబడినది. ఆ వివరాలు గురు ముఖంగా తెలిసికోవాలి. సి.వి.వి. ప్రిన్సిపుల్ అంటే ఏమిటో ఇతరులు చెప్పటం కాదు మనము తెలిసికోవాలి. ఈక్రింది ప్రార్థన శ్రద్ధగా చేయండి. నెమ్మదిగా మీకే అర్థమవుతుంది.

"What is that C.V.V." (వాట్ ఈజ్ దట్ సీ.వి.వి.) – 3 సార్లు ఉచ్ఛరించాలి. ఉదయం – సాయంత్రం 15 రోజులు శ్రద్ధగా 10 ని॥లు ప్రాక్టీస్ చేయండి. అమావాస్య నుండి పూర్ణిమ వరకు మాచే ఈ ప్రార్థన చేయించారు. కుంభకోణములో మాస్టరు గారు మీడియముల చేత "What is that M.T.A. (వాట్ ఈజ్ దట్ యం.టి.ఏ." అని చేయించినారని యం.యన్.గారు చెప్పిరి మరియు 'ఆల్‌బిట్' స్థానము క్రింద మాస్టర్ గారి స్థానమున్నదని తెలిపిరి.

M.A.N. – మ.న. సంస్కృతములో 'మ' అనగా నేను. 'న' అనగా లేదు. కనుక MAN లో మధ్యనున్న 'A' తీసివేయరాదు. కాని A లో సగభాగము 'యం'లోను సగభాగము 'యన్'లోను కలపాలి. ఈ సృష్టియంతయు 'N' తో ప్రారంభమై M తో ముగిసినది. తెలుగు భాషలో హల్లులలో నాల్గవ వర్గము 'త' వర్గము – తథదధన (చివర అక్షరము). ఐదవది 'ప' వర్గము – పఫబభమ (చివర అక్షరము). కనుక సృష్టి 'నమ'తో ప్రారంభమైనది. అనగా లేదు అని అర్థము. ఐనను చరాచర సృష్టికి వెనుక ఏదో ఉన్నది. అదే సృష్టిగా పరిణవించినది.



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 6

ఆత్మ, బుద్ధి, మనస్సు – వీనికి పూర్ణజ్ఞానము ఇవ్వబడి, భౌతికము నుండి విడగొట్టబడి, ఒక నక్షత్ర రూపములో మానవుని శిరస్సుపై 1000 మైళ్ల ఎత్తున ఉండును. శరీరము మెరిడియన్‌ను తాకినపుడు నక్షత్ర రూపముగానున్న ఆత్మ మానవునిలోనికి ప్రవేశించును.

మానవుడు ప్రతిసారి జన్మ తీసికొనునపుడు ఒకే లగ్నములో జన్మించును. Self Realisation (బ్రహ్మ సాక్షాత్కారము, బ్రహ్మానందానుభూతి పొందువరకు జీవుడు తిరిగి, తిరిగి జన్మించుచునే ఉండును.

(సశేషము)

## కాన్ఫరెన్స్ రిపోర్ట్ - మాస్టర్ గారి జన్మదినము

మాస్టర్ సీ.వి.వి. గారి 143వ జయంతి సందర్భముగా పిడుగురాళ్ల యోగ స్కూలులో ఆగస్టు 24, 25 తేదీలలో యోగ మిత్రుల ప్రార్థనా సమావేశములు జరిగినవి. ఈ రెండు రోజులలో షుమారు 50 మంది యోగ మిత్రులు ప్రార్థనలలో పాలుపంచుకొనినారు. ఉదయం, సాయంత్రం జనరల్ ప్రేయర్, మధ్యాహ్నము 12 గంటలకు మెరిడియన్ ప్రేయర్, కాక ఉదయం 8.30 నుండి 11.00 గంటల వరకు, సాయంత్రము 3 గం॥ నుండి 4 గం॥ల వరకు, రాత్రి 7.30 నుండి 9.00 వరకు ప్రార్థనా కార్యక్రమము ఈక్రింది విధముగా అనుసరింపబడినది. 24 తేదీన, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్ కోర్సులో 82 ప్రార్థనలు, ధనిష్ఠ నక్షత్ర ప్రేయర్, ట్రెయినింగ్ కోర్సు, సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్, 13 ప్లానెటరి ఫోర్సెస్, ఒలిడియర్ 3, 9 నామములు, న్యూ మోడల్ డెవలప్‌మెంట్

ప్రేయర్ (లార్డ్, న్యూమోడల్ డెవలప్‌మెంట్ ఎడ్జస్ట్‌మెంట్స్...), స్వాన్ యాక్టివిటి మెర్రిజోనా యాక్టివిటి ప్రేయర్స్ ఆరోగ్యము కొరకు ప్రార్ధనలు (Health Names).

25-8-2010 : ఆ రోజు ఉదయం, మధ్యాహ్నము, సాయంత్రం 7.30 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు ఎనిమిది భాగములుగా నున్న హాలర్ కోర్సును సాధకులు ప్రాక్టీస్ చేసిరి. ఉదయం 10.20 నిమిషములకు (మాస్టర్ గారు జన్మించిన సమయము) మాస్టర్‌గారు భూమికి త్వరలో తిరిగిరావాలనే సంకల్పముతో "మైక్రోబ్ మెర్క్యురి మేన్యుఫేక్చర్డ్, సుపీరియర్ ఈథర్ కవరింగ్, సుపీరియర్ మేన్యుఫేక్చర్డ్ మెర్క్యురి, కాస్మాస్ కనెక్ట్ వన్ హండ్రెడ్ ట్వెంటిఫైవ్ డిగ్రీస్, క్విల్ ఒమిట్ రిజర్వ్‌డ్ రీచింగ్ కవర్ గైడెన్స్" అనే ప్రార్ధన చేయడమైనది.

"రాత్రి 9.00 గం॥లకు లోక కల్యాణము, విశ్వశాంతి కొరకు చేయబడిన శాంతి ప్రార్ధనతో మాస్టర్ గారి జయంతి యోగ కాన్ఫరెన్స్ సుసంపన్నమయ్యెను.

సెక్రటరి
యోగమిత్ర సంఘము,
పిడుగురాళ్ల.



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 7

మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజ యోగ ట్రస్ట్, ఇందిరా నాయక్ నగర్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 15 నందు ఈక్వినాక్స్ డే సందర్భంగా ఉదయం 6-00 గంటల జనరల్ ప్రేయరు, సాయంత్రం 7-00 గంటల వరకు సాధన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో OL-3 - 84 సార్లు 2 ని ప్రా॥ని రెస్ట్ చొప్పున ప్రాక్టీస్ చేశాం. సాధకులు 60 మంది హాజరయినారు. భోజనాలు, ఉపాహారం వగైరాలు లింగిపిల్లి సురేష్‌బాబు గారు మరియు చిత్ర ఎంటర్‌ప్రైజెస్ వారు ఏర్పాటు చేసినారు.

## LIST OF REGULAR MEMBERS 2010

1. Sri R. Sambasiva Rao, Vijayawada
2. Smt. Ch. Vijayalakshmi, Petesanagallu
3. Sri M. Satish, Ramagundam
4. Sri A. Vijaya Reddy, Macherla
5. Sri Y.N.S. Chowdary, Hyderabad
6. Smt. Kalavathy, Chennai
7. Smt. T. Lakshmikanth, Secunderabad
8. Sri L. Ramarao, Vijayawada
9. Sri Yasodara, Vijayawada
10. Sri K. Brahmama, Devarapalli

ఆత్మకూరు,
27-9-2010.

ఆత్మకూరులో విశ్వనాధ్-చంద్రకళ దంపతుల ఇంటిలో ది.23-9-2010న ఈక్వినాక్స్ ప్రేయర్స్ జరిగినవి. అందులో ఈక్వినాక్స్ ప్రేయర్స్ 7 సార్లు చేసినాము. 9.40 జనరల్ ప్రేయర్, మ॥ 12-00 మెరిడియన్ ప్రేయర్‌తో సహా మ॥ 2.30 శాంతి

ప్రేయర్‌తో ముగిసినది. సాధకులు 20 మంది వచ్చినారు. టిఫిన్, భోజనం ఏర్పాటు చేసి ఉన్నాము. కోర్స్ చేసినది అశ్వద్ధ నారాయణరావు గారు, సాధకులు, అనంతపురం, కళ్యాణదుర్గం నుండి వచ్చివున్నారు.

**అడ్రస్ :**

విశ్వనాధ్ క్లాత్ మర్చంట్,

ఆత్మకూరు (మం.)

అనంతపురం జిల్లా - 515 751.

**THE LETTER RECEIVED FROM SRI C. RAJA MOHAN RAO, NANDYALA IS GIVEN HER UNDER AS REQUIRED**

To
The Master CVV Yoga Friends Society,
No. 2 Dabir East Street, Near Palakarai Stop,
Kumbakonam - 612 001.
Tamilnadu.

Respected President,

As per the call given by the Ex-President Sri T. Shanmugam to create corpus fund of about Rs. 10 lakhs some of the mediums have contributed according to their might. The peiod of fixed 31-05-2010 is over. I request you to publish the following matter by way of phamlet to have satisfaction of the mediums and clarity.

| Name of State | Name of the District | Amount contributed towards corpus fund |
|---|---|---|
| 1) Tamilnadu<br>2) Karnataka<br>3) Kerala<br>4) Andhra Pradesh<br>5) Maharastra etc., | | |



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 8

As regards the deposited amount please furnish the details of Bank & A/c No. etc., So as to enable members to feel happiness.

With the above clarity it is possible to extent contribution by the other members.

Further please request eminent senior sadhakas to contribute their experiences by way of phamplets and enlighten by way of speech during Lotus Conference. It will be helpful to the sadhakas to rectify the mistakes and to be in progress in sadhana.

Further any in need of advices of sadhakas please call for wanting by way of letters to be sent by 25-09-2010 at the last date.

As regards sight seeing around Kumbakonam please enlighten sadhakas the names of places of importances with distances and mode of transport.

One sadhakas may be placed incharge with the above information.

**My Doubts :**

1. Some of the Sadhakas are snearing during Meditation.
2. Some of the sadhakas needs are falling down. With this whether their Sadhana is in sound lines if not advise them for rectifcation.
3. Please clarify whether oldier - 3 has to be stopped and oxidizer has to be started or both has to be continued in view of the completion of 100 years.

Please clarify the above matter during conference. Please record the proceedings and make them to publish by way of books or CD's at the earliest as it is the centaury celebrations. It is a permanent record

please take interest in advance and do the needful.

Thanking you

Yours faithfully,
C. Raja Mohana Rao,
Rtd. Dist. Revenue Officer,
17/233, Mahanandi Temple Street,
Nandyal.
Kurnool Dist., A.P.
Cell : 98662 68905

## యోగం అంటే ఏమిటి?

వేదాంతంలో యోగం అంటే ఆత్మ పరమాత్మల కలయిక. జ్యోతిషంలో వివిధ ఆధిపత్యములు కల రెండు గ్రహములు కలియడం. తిథీ వారం, నక్షత్రములు కలియడం యోగం. స్త్రీ పురుషులు వివాహము చేసుకోవడము యోగం. యోగం అనేది ఒక పదము. అనేక అర్థములలో ఆ పదము వాడబడుచున్నది. యోగ మనేది శుభమైనది కావచ్చు, అశుభమైనది కావచ్చు. గీతలో శ్రీకృష్ణుడు యోగమనే పదాన్ని అనేక అర్థములలో వుపయోగించారు. కర్మ కౌశలత్వమే యోగమన్నారు. ఉపనిషత్తులలో కూడా ఈ యోగమనే దానిని అనేక అర్థములలో వాడారు. గీతాకారుడు చెప్పినట్లు యోగాన్ని 18 విభాగములుగా విభజింపవచ్చును. యోగానికి గమ్యం ఇంతవరకు మోక్షం. మోక్షం అంటే ముక్తి. దేనినుండి ముక్తి అనేది ప్రశ్న. దుఃఖము నుండి ముక్తి, జన్మ పరంపరల నుండి ముక్తి, బాధల నుండి ముక్తి. మనిషి యొక్క మనః స్థితి నుండి ముక్తి మనస్సును స్వాధీనము చేసుకొన్న పొందవచ్చును. కాని దేహమునకు వున్న దుఃఖము,



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 9

బాధ, అట్లాపోదు. ముక్తస్థితి ఔషధ సేవ వలన కొంతవరకు సాధ్యము. కాని పూర్తిగా కాదు. ప్రస్తుత శరీరము మానవునకు పూర్వకర్మ వలన యేర్పడుచున్నది. ఈ కర్మ అనేది సృష్టికి మూలము కాదు, కాలేదు. ప్రథమ మానవుని సృష్టి సమయమున పూర్వకర్మ వుండుటకు వీలులేదు. కాబట్టి ఈ శరీరము ఏర్పడుటకు, తిరిగి తిరిగి జన్మించుటకు కారణము, సృష్టి విధానమే కాని కర్మ కానేరదు మరియు ఈ రకపు బాధల నుండి మానవునకు విముక్తి వున్నదా అనేది మీమాంస వున్నది అని యోగము చెప్పుచున్నది. ఈ యోగమును గురించి పతంజలి సూత్రముల ద్వారా చెప్పినారు. హంసోపనిషత్, నాదబిందోపనిషత్, తేజబిందోపనిషత్, పరమ హంసోపనిషత్ మొదలగు యోగోపనిషత్తులు, తైత్తరీయ, మండూక. చాంద్యోగ్య, ఖర మొదలైనవి కొన్ని మార్గములు సూచించినవి. సాధారణముగా మనము యోగాన్ని సాంఖ్య యోగమని, కర్మ యోగమని, జ్ఞాన యోగమని, భక్తి యోగమని, నిష్కామ కర్మయోగమని అనేక విధముల అర్థము చెప్పుకొనుచున్నాము. అయితే ప్రస్తుతము మనము చర్చించుచున్నది రాజయోగమును గురించి. దీనికి ప్రాణాయామము మూలము. కుంభక రేచక, పూరకములనే త్రివిధముల క్రియాశక్తి దీనికి వుపకరణ. కుండలినిని చైతన్య పరచుట దీని వుద్దేశ్యము. అణిమాది అష్టసిద్ధులు పొందుట దీని గమ్యము. చాలావరకు హఠ యోగము దీనికి సహాయపడును.

కుండలిని అనే దానిని మనము అర్థము చేసుకొనవలయును. మానవ శరీరములో (స్థూలములో కాదు) ఇడ, పింగళ, సుషుమ్న నాడులు కలవు. సహస్రారము అజ్ఞ, విశుద్ధ, అనాహత, మణి

పూరక, స్వాధిష్ఠాన, మూలాధార అనే శక్తి కేంద్రములు కలవు. మూలా ధారము నందు వెన్నెముక చివర ఇడ, పింగళ, సుషుమ్న, మూడింటికి మూలమై ముడుచుకొని యున్న ఒక స్థానమే కుండలిని. ఈ కుండలిని శక్తి వలన దేహ నిర్మాణము జరుగు చున్నది. పుట్టుక నుండి చావు వరకు జరుగు కార్యకలాపములన్ని యు ఈ కుండలిని వలననే యేర్పాటయి యున్నవి. ఈ అడుగున వున్న కుండలిని కాక ఊర్ధ్వమందున్న సహస్రారము కూడా ఊర్ధ్వ కుండలినిగా పని చేయుచున్నది. జీవ ప్రజ్ఞకు నిలయమైన అనాహతము మధ్య కుండలిని అగుచున్నది. ఈ చక్రములకు ఇడ, పింగళ, సుషుమ్నల వలన త్రయీ విధ సంబంధము యేర్పడు చున్నది. తత్కేంద్ర లక్షణములను ఈ నాడుల ద్వారా కుండలిని శక్తి ప్రసరించి ఉత్తేపరచి తదనుగుణ్య శక్తులను పొందుచున్నాడు. ఈ శక్తులను వుపయోగించుటలో సాధకులు జాగ్రత్తతో వుండవలెను. ఆ శక్తి మంచికి చెడుకు కూడా వుపయోగపడును. ఒక కత్తివలె అది పని చేయును. కత్తితో పండును కోసి తినవచ్చును. మరియొకనిని పొడిచి చంప వచ్చును. శక్తులు అట్లే మానవునకు వుపయోగపడును. మానవునకు ధర్మము నందు, జ్ఞానము నందు దైవము నందు పూర్తి విశ్వాసమున్నప్పుడు ఈ శక్తులు అట్టి మానవు నకు యింకనూ పైకి పోవు మార్గములను సూచించి మోక్షస్థితి పొందువరకు వుపయోగ పడును. ఒక కత్తివలె అది పని చేయును. కత్తితో పండును కోసి తినవచ్చును. మరియొకనిని పొడిచి చంప వచ్చును. శక్తులు అట్లే మానవునకు వుపయోగపడును. క్రింద వున్న కుండలిని శక్తిని సహస్రారము వరకు లేపగల్గిన వానికి



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 10

యోగము పూర్తి అయినదని చెప్పవచ్చును. అట్టి యోగి ప్రాణమును సహస్రారము నుండి బ్రహ్మరంధ్రము ద్వారా పంపునే కాని యితర విధముల కాదు. సహస్రార స్థితి వరకు కుండలిని తెచ్చిన జీవికి బ్రహ్మత్వము ప్రాప్తించినట్లే. ఈ మార్గములో సాధన చేయుటకు నాడీశుద్ధి, చక్రశుద్ధి చేయగలిగినవాడై వుండవలయును. కుంభ కము చాలా కాలము నిలువగల్గిన వాడై యుండవలయును. ఇది ఇంతవరకు తెలిసిన యోగ పద్ధతి. పతంజలి సూత్రముల ననుస రించి చెప్పబడినది.

భృక్తరహిత తారక రాజయోగంలో అనగా మాస్టరుగారి యోగములో ఈ ప్రాణాయామముతో పని లేదు. కుండలిని శక్తిని ప్రేరేపించుట అనేది మాస్టరు గారి నామస్మరణ చేసినంత మాత్ర మున జరుగును. గురూపదేశము పొంది యీ యోగము చేసే వారలకు ఆ గురువు యొక్క సంకల్ప మాత్రముననే కుండలిని విజృంభించు చున్నది.

ఈ యోగములో మెర్క్యురీ కోర్సు అను ఒక కోర్సు వున్నది. అది పూర్తి చేసినవారికి కుండలినీ శక్తి విజృంభణ తెలియును. కుండలిని నుంచి సహస్రారము వరకు సుషుమ్నలో 49 అడ్డుగో డలు గలవు. ఈ అడ్డు గోడలను తొలుచుకొని పైకి పోవుటకు మెర్క్యురీ కోర్సుయే సాధనము. దీనివలన ఆల్బిట్ సెంటరు అనే క్రొత్త సెంటరు కూడా సహస్రారము వద్ద యేర్పడుచున్నది. ఈ ఆల్బిట్ సెంటరు నందు మాస్టరుగారు వుండి యీ సాధకుని దేహ నిర్మాణము పూర్తి చేయును. ఈ యోగములో మరియొక ప్రత్యేకత కూడా కలదు. మాస్టరు గారి దివ్యశక్తి, బ్రహ్మరంధ్రము

నుండి సహస్రారమునకు అక్కడనుండి ఆజ్ఞకు, అక్కడనుండి క్రిందికి దిగుచు కుండలినిని చేరును. కనుక ఈ యోగ సాధకునిలో శక్తి పైనించి క్రిందికి, క్రింద నుండి పైకి ఒకేసారి పనిచేయును. ఇదివరకటి యోగములన్నిటిలోను కుండలినిని చైతన్యవంతము చేయు మార్గమే చెప్పబడినది. ఈ యోగములో కుండలినిని మార్పు చేసే విధానము చెప్పబడియున్నది. కుండలిని సృష్టిని ప్రతిబింబించును. యీ సృష్టికి మూలము మాయ అనుకొనిన కుండలిని కేంద్రమందు మాయ అనే శక్తి వున్నదను కొనవలెను. కుండలిని కేంద్రమందున్న మాయను అంటే "ట్రిక్కు"ను బయటకు పంపివేసి ఆ స్థానములోనే ట్రూత్‌ను అనగా సత్యమును ప్రతిష్టించుటయే యీ యోగోద్ధేశము. విత్తును బట్టి చెట్టు. పూర్ణ సృష్టికి మూలముగా వుండుటకు పూర్ణ కుండలిని కావలెను. దానిలో పూర్ణ సత్యము, పరిశుద్ధ బ్రహ్మము అంటే మాస్టరు "వ్యూ" వుండినగాని పూర్ణమైన అమృతత్వముగల దేహ నిర్మాణము వీలు కాదు. ఈ యోగములో చెప్పబడిన యీ పునర్నిర్మాణ విధానము అంటే కుండలినిలో మార్పు అనేది ఈ యోగ ప్రత్యేకత. ఇది ఇంతవరకు సృష్టిలో యెవరు చెప్పలేదు. ఇది సాధ్యమా అని ఎవరైనా సందేహించవచ్చును. యీ యోగములో సాధన చేయు యోగసాధకులకు వారి అనుభవములను బట్టి ఇది సాధ్యమే అని వారే తెలిసికొందురు. ఈ యోగసాధకుల అనుభవమే దీనికి ప్రమాణము.

కాబట్టి యోగమంటే జీవుడు యీ దేహముతోనే పూర్ణబ్రహ్మ తత్వముతో ఇక్కడనే స్థిరముగా వుండుట.

ఈ యోగములో పేర్కొనబడి అయిదు రాజయోగములు ఆరు తారక రాజయోగములు గలవు. ఇవి యీ జీవితములో



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 11

పూర్తి చేయుటకు వీలుకానందున వాటిని స్మరించి ఆ యోగసిద్ధుని మాస్టరు గారి కరుణ వలన సాధకులు పొందుటకు ఒక విధానము ఏర్పరచబడినది. సాధకుడు పై పదకొండు యోగములు చేసిన పిదపనే భృక్తరహిత తారకరాజయోగ సాధనకు అర్హుడు. సగుణము నిర్గుణములకు వున్న మధ్యస్థితి భృక్తం. సగుణములోనికి ఆది బ్రహ్మతత్వము ప్రవేశింపవలెనంటే మధ్యనున్న అడ్డు అంటే భృక్తము రహితము కావలెను. దీనినే పూర్వులు బ్రహ్మరంధ్ర చేదన అన్నారు. ఈ పదము లలితా సహస్రనామములలో కూడా వున్నది. దాని అర్థము యోగపరముగా గ్రహించవలెను. కాబట్టి యోగము రాజయోగమై తారక స్థితిని పొంది భృక్తమును రహితము చేసి ఆది బ్రహ్మతత్వమును స్థూలమందే సాధించడము యీ యోగము యొక్క గమ్యము.

## మానవునకు యోగము అవసరమా?

మానవునకు ఆదిలో అవసరములు చాలా తక్కువ. మానివుని బుద్ధి ప్రజ్ఞ పెరిగిన కొలది చుట్టు వున్న ప్రకృతిని పరిశీలించి తన జీవిత విధానమును సుఖవంతము చేసుకొనుటకు ప్రయత్నము చేయ మొదలు పెట్టినాడు. సుఖము అనేది మానవుడు కోరేది. ఆహారములో విహారములో నిద్రలో మెలకువలో చావులో బ్రతుకులో మానవుడు సుఖమునే కోరుతాడు.

ఆరోగ్యవంతమైన రుచికరమైన ఆహారము మంచి గాలి మంచి నీరు ఉత్తేజపరచు సువాసనలు శీతోష్ణముల నుండి కాపాడే ఇల్లు మంచము పరుపు దిండు శాలువ దుప్పటి చీరలు పంచలు అన్నీ మానవుడు యేర్పరచుకొన్నవే. నేటి రోజులలోని విమాన

ములు కారులు సినిమాలు కరెంటు మొదలైనవన్నియు మానవుని పరిశోధనా ఫలితాలే. మానవుని ప్రజ్ఞ ఇప్పుడు ఆది మానవ స్థితి నుండి చాలావరకు వృద్ధి చెందినది. ప్రస్తుతము ప్రపంచములోని జనాభా ఆరు వందలకోట్లు. యీ జనాభా ఇంకా పెరగవచ్చును. పెరగబోవు జనాభాను కూడా మనము గణనలోనికి తీసుకొనిన మానవుడు వృత్పత్తి చేయుచున్న ఆహారము కాని వస్త్ర సామాగ్రి కాని కరెంటు కాని ఖనిజములుగాని యేవియు సరిపోవు. యీ భూమిలో వుండే ఖనిజ సంపదకూడా రోజురోజుకు తరుగుచున్నదే గాని పెరుగుట లేదు. అట్లే అన్ని విషయములలోను. కనుక భూమిపై మానవుని మనుగడకు ఒక క్రొత్త విధానము అవసరమగుచున్నది. యెక్కువ పోషణ శక్తిగల తక్కువ ఆహారము, అన్ని సౌకర్యములు గల గృహ వసతి, అందరకు అందుబాటులో వుండే రవాణా సౌకర్యము, అందరకు వుపయోగపడే సాంఘిక వ్యవస్థ, తారతమ్యము లేకుండా సమానత్వము యేర్పరిచే రాజ్యాంగ విధానము, ఉత్తమ జ్ఞానమ విద్య ద్వారా పొందే విద్యా విధానము మానవునకు అత్యవసరమగు చున్నవి. దేశము, పంట, సౌకర్యములు తక్కువైన మానవులలో అసమానత్వము యేర్పడును.

ఈ అసమానత్వము వలన మానవులలో ఈర్ష్య మాత్సర్యము క్రోధము విరోధములు యేర్పడుచున్నవి. యీ దుర్గుణములు ప్రబలిన యీ ప్రపంచము అశాంతికి మూలమై యుద్ధములకు దారి తీయును. ప్రస్తుతము వున్న అణుబాంబులతో యుద్ధమే సాగిన మానవ వర్గమే నాశనమగును. కనుక మానవుడు ఇతరుల మీద ఆధారపడక స్వయంశక్తితో జీవింపగల్గు విధానము చాలా



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 12

అవసరమై వున్నది. యే రాజ్యాంగ విధానము అనుసరించినను మానవులలో యీ లేమి, అసంతృప్తి పోదు. హెచ్చుతగ్గులు పోవు కనుక మానవులలో నున్నటువంటి గుప్తముగా దాగుకొనిన రహస్య శక్తిని బయలుపరచి మానవ దేహపునర్నిర్మాణము జరిగిన గాని ఈ విపత్కర సమయము దాటలేము.

అణుశక్తి గల్గిన దేశములకు ప్రజలకు అయిదు నిముషముల కాలమైనా బుద్ధి స్థిరత్వము తప్పినా మానసిక దౌర్బల్యము యేర్పడినా భయ సందేహములకు లోనైనా అణుయుద్ధము తప్పదు. అణుశక్తి వలన గూడా నాశనము కాని మానవ శరీరము ఏర్పడవలయును. యెప్పుడైతే యీ అణుశక్తిని కూడా నిరోధించగల శక్తి మానవునకు యేర్పడునో అప్పుడు యుద్ధము వుండదు. ఒక గింజ నుండి అనంతమైన ప్రాణశక్తిని ఎప్పుడైతే పొందగల్గుదమో అపుడు ఆహార కొరత వుండదు. సంకల్ప మాత్రములో ఎంత దూరమైనా పోగల్గిన మానవునకు ప్రయాణ సౌకర్యములతో పనిలేదు. శీతోష్ణముల వలన దెబ్బతినని మానవ శరీర నిర్మాణము జరిగిన గృహములతో పనిలేదు. సమానత్వము ఆత్మ విషయముగా సాధించిన మానవులలో అసమానత్వము వుండదు. అధికార కాంక్ష వుండదు. సర్వము తెలిసిన జ్ఞానికి ఇంద్రియ వికారముండదు. పూర్ణ మానవత్వము పొందుట వలననే మానవ జాతి నిలుస్తుంది. పూర్ణత్వము సాధించుటకు యోగము తప్ప అన్యమార్గము లేదు.

ధర్మము అనేది నశించినపుడు దైవము ఒక మానుష రూపములో అవతరించి ధర్మమును రక్షించును. ఇది గీతయందు చెప్పబడినది. ధర్మ రక్షణే ఒక ముఖ్యాంశము అయినపుడు మానవ

జాతి రక్షణ అనేది అతి ముఖ్యాంశము. భూమిని నిలబెట్టుట అనేది అంతకంటే ముఖ్యాంశము. ఈ మహా విశ్వంలో యీ సౌరగోళము యీ భూమి యీ భూమిమీద మానవజాతి పూర్తిగా నశించినచో తిరిగి ఇటువంటి నిర్మాణము చేయవలెనంటే ఆ పరమేశ్వరునికి గూడా కొన్ని వేల లక్షల కోట్ల సంవత్సరములు పట్టును. తిరిగి సృష్టి విధానములో యీ మానవజాతి ప్రస్తుత పరిణితికి చేరవలెనంటే ఆ కాలమునకు కొన్ని వేల రెట్ల సంవత్సరములు కావలసి వచ్చును. అంత దాకా సృష్టి స్తంభించును. ఆ ప్రకారము సృష్టి ప్రారంభము చేయటముకన్నా కొద్ది మార్పులతో సృష్టిని యీ భూమి ఒక సంపూర్ణ స్థితికి తీసుకొని రావటము సులభమైన పద్ధతి. పూర్వ పద్ధతిలో గూడా కలి అనంతరము ఒక ప్రళయము ఆ ప్రళయము తరువాత ఒక కృతయుగము వచ్చునని చెప్పబడినది. ప్రళయము లేకుండానే కృత యుగమును ఏర్పాటు చేయవచ్చు గదా? ఇక కృతయుగ మానవ దేహ నిర్మాణము గురించి మనము ఆలోచిద్దాము. పురాణాదులలో చెప్పబడిన సంగతుల ప్రకారము గూడా ఆలోచిస్తే కృతయుగంలో మానవుడు కొన్ని వేల సంవత్సరములు జీవింపగలడు. అనగా బహు దీర్ఘాయుడు. లోకా లోకములకు కల్పమాత్రముననే వెళ్ళగల్గిన వాడు సహజ బ్రహ్మత్వము కలవాడు. సంకల్ప మాత్రముననే సృష్టి చేయగల వాడు, ప్రలోభములు లేనివాడు, కాంక్ష లేనివాడు, పూర్ణ ధర్మాచార పరుడు, ఇటువంటి మానవ దేహ నిర్మాణమునకు సృష్టి విధానములో కొన్ని మార్పులు చేయవలెను. ఇట్లు జరగనిచో అట్టి మానవుడు జన్మించుట జరుగదు. ఇప్పుడున్న మానవునకు ఆ



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 13

లక్షణములు లేవు. కాని బుద్ధి సూక్ష్మతలో పూర్తిగా పరిణితి చెందినవాడు. యీ ప్రకృతిని ఇప్పటి మానవుడు చాలావరకు అర్థము చేసుకొని వున్నాడు. ప్రకృతి శక్తులను గూడా చాలావరకు స్వాధీనము చేసుకొని వున్నాడు. సమిష్టిభావము ప్రేమ కరుణ అనే కొన్ని సత్‌లక్షణములు లేనందువల్ల ప్రస్తుత మానవుడే మానవుడే మానవజాతికి మారకుడగుచున్నాడు. ఇప్పుడు భూమిలో వున్న అణుబాంబులు హైడ్రోజను బాంబులు న్యూట్రాను బాంబులు అన్ని ప్రేలినచో ఈ మానవజాతి వుండదు. భూమియు వుండదు. వున్నను భూమిపై గడ్డిపోచ గూడా మొలవదు. కనుక ప్రస్తుత మానవుని మనస్తత్వమును బుద్ధి క్రమమును ఒక సవ్య మార్గములో పెట్టవలసిన అవసరము ఎంతైననూ వున్నది. ఒక్కొక్క మానవుని మార్చుకుపోయిన ఇది అనంతకాలము పట్టును. కనుక యీ మార్పును గూడా ఒక మానవజాతి సమిష్టి స్థితిలోనే తీసుకొని రావలెను. ఈ మార్పు వచ్చినను అది నిలుబడవలెను. అంటే స్థిరపడవలెను. స్థిరమైన మానవ లక్షణములు పరిణామ విధానములో అంటే (Evolution) లో వచ్చినపుడే అట్లా జరుగును. ఏ శక్తి అయితే ఈ పరిణామ విధానమునకు మూలకారణమో ఆ శక్తియే నూతన పరిణామ విధానమునకు గూడా కారణము అవవలెను. అవుతుంది గూడా. ఇదివరకటి సృష్టిలో ఇట్టి స్థితి యెపుడూ రాలేదు. ఇప్పుడు వస్తున్నది. గనుక దైవము పూర్వ అవతారముల వలె క్రొత్త అవతార తత్వముతో రావలెను. ఇప్పటి మానవుడు తారతమ్యములు, హెచ్చు తగ్గులు, ధర్మాధర్మములను గూడా తృణీకరించుచున్నాడు. మానవ మేధకు ఇప్పుడున్న

ప్రాధాన్యత పూర్వము లేదేమో! ఏది ఎట్లయినను సృష్టి విధానములో మార్పు అవసరము. దైవము భూమిపై దిగి ప్రత్యక్షముగా పని చేయవలెను. ఆ విధానం భౌతిక శాస్త్రములకు గూడా అందవలెను.

యీ మానవ వర్గ పునర్నిర్మాణములోనే మార్పు రావలయును. యీ పరిణామములో వచ్చిన మార్పులే స్థిరములు యెంత మేధావికైనను శుంఠ పట్టుచున్నాడేగాని మేధావియే పుట్టుటలేదు. అనగా యీ సృష్టి విధానములో మానవుడు సాధించిన విజ్ఞానము వాని దేహముతోనే నశించుచున్నది గాని వాని సంతతికి వచ్చుట లేదు. మానవునిలో రక్తములో, కణములలో, వీర్యములో అనగా శుక్ర శోణితములలో మార్పు వస్తే తప్ప, తల్లిదండ్రుల యొక్క పురోగతిని పుట్టుకతోనే పొందినగాని యీ పరిణామములో మార్పు రాదు. ఇది వైద్య విధానమునకు అందదు. సైన్సు యీ విషయములో ఇంతవరకు విజయము పొందలేదు. మానవుని ఇచ్ఛ ననుసరించి సృష్టి జరిగినచో, మానవుల విజ్ఞానమునకు కూడా వారి సంతతి వారసులైనచో, క్రొత్త మానవజాతి యేర్పడును. అంతర్గత దేహశక్తిని స్వాధీనము చేసుకొని, ప్రజ్ఞతో మానవుడు తనలోని జీవకణముల నిర్మాణములో గూడా మార్పును తీసుకొని వచ్చిన గాని ఇది జరుగదు. ఇది యోగము వలననే సాధ్యము. సహజముగా ప్రకృతి నైజముగా మానవ నిర్మాణములో పరిణామ క్రమముగా వికాసము పొందుటకు కొన్ని లక్షల సంవత్సరములు పట్టును. అంతవరకు యీ మానవ జాతి యుద్ధములు లేకుండా వుంటుందా? వుండదు. కాబట్టి శ్రీఘ్ర గతిన యీ ప్రకృతి శక్తులకు తట్టుకొని నిలువబడే మానవుడు ఆవిర్భవింపవలెను. ఒక మానవుడు



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 14

ఆ విధంగా యేర్పడితే అందరు మానవులు అట్లు అగుటకు వీలున్నది. అదే మాస్టరుగారు అన్నారు. నేను ఆదిని అయినాను. అందరు యెందుకు కాకూడదు? ఈ ఆలోచనయే యీ యోగమునకు మూలము. ఒక మానవుడు స్థూలములోనే పరిపూర్ణుడైతే అందరు మానవులు అట్లే పరిపూర్ణత పొందవచ్చును. దానికి మార్గము యీ యోగము. ఈ యోగము అనేది మానవునకు అవసరమే కాదు అత్యవసరము.

## M.T.A. LETTERS

(Contd. from 3-2010)

(The seed, intuition it gives a Kamam to have an intercourse with other sex sometimes showing itself to a finer sight in this line if well experienced to see it as a 7 petalled Lotus) the same takes place to the limit of Sahasrahara where the episcopal seat fixed as a fundamental unit to cause this figure in addition to the Nerve which takes place in the left side as pingala both end in the same place what we call thousand petalled Lotus : Supreme being : There is also one hole in the midst of these right and left where the Sushumna's residence is in a tube, shaping itself as a snake fire, with a littered Gold ;

From this figure, there are sub divided nerves, as branches of this tree : The chief of them have been picked out as Nadis, in numbering the whole of

that figure in this manner we see 72000 : we now accurately say from this the physical touch limits in the same place as above said the place of Moolathara.

The astral touch what we call otherwise as astral plane in other words as swadhistana we can find water, and from that we can give to that place as water ;

Mental touch i.e., plane, as Manipooraka we find there agni : (Fire).

Buddhic as Anahata we find there vayu.

Nirvanic as Visudha we find there Akasa.

Para Nirvanic as Agni. We find the residence of Atma or in other words can be said as mind, where the commander lives who will bid all these subordinates.

The 7th stage of Mahaparanirvanic the place of paramatma where the episcopal seat has been fixed to cause for all these movements. From this formation of structure we are solving the problem.

Kumbakonam,
7-1-11.

Ammani pays attention towards this society, in the matter of that gentleman ; (i.e.,) To expect the Madras in Madras as per his desire to treat him.

M.T.A.

.............



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 15

Kumbakonam,
9-1-11

Question of the Master

I have tried my best to convince the pupil on certain actions which were shown by him, thinking will cause or break the unanimity of the F Society and advised him with my poor knowledge of reasoning faculty, tried my best change his notions which are very low and uncultured. Still his the low stubburn will is predominating and I think it will mar his development also the usefulness of his action to the F Society. The working of the F society is not given in what way to follow by M.T.A. I am bound to obey the instructions and the guidance of M.T.A. upto limit of his own. The responsible work in writing has been given to the pupil and also to work up to limit such being the case any kind of double preheartedness will not look fair nor will help the F Society or develop the progress of the mediums by this kind of training by any of the mediums or even Master himself. Considering the present development which is in progress the F Society should not be disturbed on any account by the low mischief among the mediums I have given greatest regard for Acosic records permitted by M.T.A. to be picked out by my mediums i.e., transmediums, phenomina picking out and thought

form. By his present action the pupil has made the whole of F Society desciples, mediums and even the Master to disvalue the Acosic records. That is the only source given to me as my future guide and a minister on each and every moment and if that sacred thing is adulterated I am left wantonly by M.T.A. as a ship in wreck. This morning I was asked through Venca medium specially to warn the pupil showing the accident - slipping in the rock - that lesson was once shown to him as a lesson to change his temper which causes him as a bar for his progress. As advised I have shown my poor faculty in order to convince his ignorance in working with reason in vain. I suspect although I am little impertinent in saying, that he will stand your test.

..........

6-25 P.M.

Kumbakonam,
15-2-11.

The fundamental practice that pass... to precho your system to stimulate the stanza to suit the solution i.e., to be solved. The symbol that is the upper ideas to identify the inner section of the internal seclusur of the self. The links that linger to languate your system of hunger to stimulate and strengthen the strop that stke up the position of parading to plunder and pre by plough to plunder the pumpkin that parse the primisses. Plunging the plough to produce the path to clear to pick.... the picnic and pin.... para to prolong your programme to prostrate the process to produce a plunder and pinkish the powder and produce a palatine. Pour the power to produce the pupet that ponder beyonder and render a blunder to condute the colour and conjugate the consequement.

Rest in details by next.

M.T.A.

C.V.V.
For Master.



C.V.V. (October '10).p65 Shreesai Graphics Finals 16